# హబ్సిపూర్ గ్రామంలో కూరగాయలు,గోర్లు మేకల సంత ప్రారంభం చేసిన గ్రామ సర్పంచ్

**గ్లోబ్ న్యూస్,దుబ్బాక,ఫిబ్రవరి 19:** దుబ్బాక సంతను తలపించే విధంగా హబ్సిపూర్ గ్రామంలో జరుగుతున్న కూరగాయల సంత ను అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ శ్రీలత రామచంద్రరెడ్డి, ఉపసర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామంలో కూరగాయలు పండించే రైతుల సౌలభ్యం కొరకు అలోచించి గురువారం కూరగాయలు,గోర్లు మేకల సంతను గ్రామ సర్పంచ్ బాలేముల శ్రీలత రామచంద్రరెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్, పాలక వర్గం కృషితో కూరగాయల సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ రైతులు మాట్లాడుతూ గ్రామంలో కూరగాయలు సంతను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మా చిన్న తనంలో ఇక్కడ కూరగాయలు మార్కెట్ ఉండేదాని మళ్ళీ ఇప్పుడు పూర్వ వైభవం రావడం పట్ల గ్రామ రైతులు గ్రామ



సర్పంచ్ కి, పాలక వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూనమని అన్నారు.ఈ సంతనూ ఇదే విధంగా ప్రతి గురువారం కొనసాగేలా, మరింత అభివృద్ధి జరిగేలా చుట్టుపక్కల గ్రామ ల రైతులు వచ్చేలా చూస్తామని ఈ సంత విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరం తొడ్పాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత



రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ బొల్గం ప్రవీణ్ గౌడ్,వార్డు మెంబర్స్ పులిమామిడి కృష్ణవేణి,బోంగురం ఎల్లారెడ్డి, మల్లి రజిత, నర్సగల్ల బాబు,జోగు సుదీప్త,బాయికాడి రాజేందర్ రెడ్డి, జోగు రేఖ,కొక్కడగల్ల రమేష్,కొమ్ము దివ్య,దుబ్బాక ఎస్.ఐ కీర్తి రాజ్, దుబ్బాక ఎంపీడీఓ వేలేటి భాస్కర్ శర్మ, సెక్రటరీ వజ్రవ్వ,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారతావనికై శివాజీ కృషి



**గ్లోబ్ న్యూస్,దుబ్బాక:ఫిబ్రవరి 19:** అఖండ భారతావని కోసం మరాఠా రాజ్యాధిపతి శివాజీ మహారాజు శక్తి వంచన లేకుండా కృషి చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, తునికి సురేష్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్ అన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ తల్లినైన జిజియాబాయి స్ఫూర్తితో అఖండ రాజ్య స్థాపనకు కృషి చేశారన్నారు. రాజ్య పాలనలో ప్రజలు మతసామరస్యంతో హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా శుభిక్షంగా జీవించారన్నారు. తన రాజ్యంలో అన్నీ మతాలు, కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించారని, ఏ ఒక్క మతానికో, కులానికో అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వరాజ్య పోరాటం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన శివాజీ త్యాగాలు దేశభక్తిని రేకెత్తించుతాయన్నారు. దుబ్బాక మున్సిపల్ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

## కాశి విశ్వనాథ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి



రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతిలో నుంచి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకుంటూ కె.విశ్వనాథ్

**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు కళాతపస్వి స్వర్గీయ కాశీ విశ్వనాథ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ వీరి యొక్క జననం , 19,2,1930, ఆ రోజున జన్మించాడని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు వీరి యొక్క మరణం, 2,2,2023, ఆ రోజున మరణించాడని చెప్పడానికి చింతిస్తున్నాను తెలుగు సినిమా దర్శకులు వీరి యొక్క జన్మస్థలం తెనాలి గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వీరి యొక్క మరణం హైదరాబాదులో జరిగినది వయసు 92 సంవత్సరములు వీరి యొక్క భాగస్వామి జయలక్ష్మి వీరి యొక్క మరణం, 26,2,2023, రోజున మరణించారని చెప్పడానికి చింతిస్తున్నాను ఒకే నెలలో ఇద్దరు మరణించడం చాలా బాధాకర విషయం భగవంతుడు వీరిద్దరిని ఒకే నెలలో తీసుకుపోవడం అనేది వీరిద్దరి యొక్క బంధం ఆత్మ బంధం అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. వీరి యొక్క సంతానం పద్మాదేవి కూతురు కాశీ విశ్వనాథుని నాగేంద్ర కాశీ విశ్వనాథుని రవీందర్ నాథ్ కొడుకు లు వీరి యొక్క తల్లిదండ్రులు కాశీ విశ్వనాథుని సుబ్రహ్మణ్యం గారు తల్లి సరస్వతి దేవి వ్యక్తిగత జీవిత విషయాలు గుంటూరు జిల్లా రేపల్లి తాలూకాలోని పెద్దపులి వర్రు అదే గ్రామంలో బాల్యం ప్రాథమిక విద్య పెద్ద పులి వర్రులోనే గడచినారు ఆ ఊర్లో ఎక్కువ రోజులు నివసించలేరు అక్కడి నుండి వారి నివాసం విజయవాడకు మారింది ఉన్నత పాఠశాల విద్య అంతా విజయవాడలోనే కాలేజీ విద్య గుంటూరు కాలేజీలోనే ఏసి కాలేజీ లోనే జరిగింది బీఎస్సీ డిగ్రీ చదివినాడు వీరికి పురస్కారాలు జాతీయ చలనచిత్ర పురస్కారాలు 1980 జాతీయ ఉత్తమ కుటుంబం చిత్రం శంకరాభరణం 1982లో నర్గీస్ దత్ జాతీయ సమైక్యత ఉత్తమ చిత్రం సప్తపది 1984 జాతీయ ఉత్తమ చిత్రం సాగర సంగమం 1986 జాతీయ చలనచిత్రం స్వాతిముత్యం 1988 జాతీయ ఉత్తమ చిత్రం శృతిలయలు 2004 జాతీయ ఉత్తమ చిత్రం స్వరాభిషేకం 1992 రఘుపతి వెంకయ్య పురస్కారం 1992 పద్మశ్రీ పురస్కారం 2016 దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం 2017 జాతీయ సాఫల్య పురస్కారం రోటరీ క్లబ్ 2018 జాతీయ సాఫల్య పురస్కారం వెంటనే 2021 లైఫ్ టైం అమేజ్మెంట్ అవార్డు 2022 జాతీయ సాఫల్య పురస్కారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన పొందిన ఇన్ని పురస్కారాలు పొందిన విశ్వనాథ్ గారు మరణించడం మన తెలుగు చిత్ర పరిశ్రమకే ఒక లోటు నేడు ఆయన గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, దట్ ఇస్ కర్నాటి, థిస్ ఇస్ మనోహర్

# దుబ్బాకలో ఘనంగా “ సేవాలాల్ ” మహారాజ్ జయంతి వేడుకలు...

**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 19:** దుబ్బాక నియోజకవర్గంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఉత్సవాలను గురువారం దుబ్బాక పట్టణంలో నిర్వహించిన వేడుకలో ముఖ్య అతిథులు పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందుగా దుబ్బాక పట్టణంలోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవ, సత్యం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సోదరులను ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గ నిర్దేశమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు అభ్యున్నతికి,మహిళల గౌరవానికి అతను చేసిన కృషి చిరస్మనీయమని కొనియాడారు. ఈ వేడుకలో సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ కార్యక్రమాన్ని కార్యక్రమంలో బంజారా సోదరుల కోరిక మేరకు బంజారా భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం చర్మం




వెంకటయ్య బంజారా సోదరులు వారి ఆనవాహితీ ప్రకారం చైర్మన్ వెంకటయ్యకి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు స్థానిక తహశీల్దార్,ఎంపీడీవో,దుబ్బాక మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్,వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి,బండి రాజు శ్రీలేఖ,రమ్య రాజేష్, స్థానిక ఎస్ఐ కీర్తిరాజు,శిలాజినగర్ సర్పంచ్, వేంకటగిరి తండా సర్పంచ్ రాంజ్యా నాయక్,లంబాడి సోదరులు స్థానికులు ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రామక్కపేట గ్రామ సర్పంచ్



**గ్లోబ్ న్యూస్,దుబ్బాక, ఫిబ్రవరి 19:**దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ డాక్టర్ కొండ వీటోభ,పాలకవర్గం వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ విఠోభ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాష్ట్రలో మొట్టమొదటిసారిగా మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు మరియు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడిన వ్యక్తి ఆయన బాటలో అందరూ నడుచుకోవాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు. గ్రామంలో యువకులు శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ఉత్సాహంగా ఉన్నారని వారికి అన్ని రకాలుగా ప్రోత్సాహం,సహాయం అందించడానికి గ్రామ ప్రజలు నాయకులు సహకరించగలరని కోరూతున్నామని తెలిపారు.రి

# గోపాల కృష్ణ గోఖలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూన్న కర్నాటి




**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్** నేడు స్వర్గీయ గోపాలకృష్ణ గోఖలే గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ మరియు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ వీరు సామాజిక మరియు రాజకీయ నాయకుడు వీరి యొక్క జననం, 9,5,1866, రోజున వీరు జన్మించినారు కళ్ళకరత్నగిరి జిల్లా బాంబే రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా వీరి యొక్క మరణం, 19,2,1915, రోజున మరణించారు అప్పటికి వీరి యొక్క వయసు 48 సంవత్సరములు బాంబేలో మరణించినారు వీరి కళాశాల ఎలిఫైనా స్టోన్ కళాశాల వృత్తి ఆచార్యుడు రాజకీయ నాయకుడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు భాగస్వామి సావిత్రి భాయ్, 1880, నుండి, 1887, వరకు వీరు అనారోగ్యం వలన చనిపోయినారు తదుపరి రిషిభామ అను రెండవ వివాహం చేసుకోబడినది, 1887, నుండి , 1899, వరకు వీరి యొక్క సంతానం కాళీ భాయ్ గోదా భాయ్ తల్లితండ్రులు కృష్ణారావు గోఖలే తల్లి వలు భాయ్ వీరి బాల్యం గోపాలకృష్ణ గోఖలే, 1866, మే 9 వ సంవత్సరంలో ఎడఫలనిలోజన్మించినాడు వారిది పేద బ్రాహ్మణ కుటుంబం కానీ ఆయన తల్లిదండ్రులు ఆయనకు ఆంగ్ల మాధ్యమంలోనే విద్యను ఏర్పాటు చేసినారు ఆ విద్యతో బ్రిటిష్ ప్రభుత్వంలో ఏదైనా గుమస్తానో చిరు ఉద్యోగిగా నో స్థిరపడతారని వారి ఆలోచన కళాశాల విద్యాసంభించిన మొదటి తరం భారతీయుల్లో గోఖలే ప్రముఖులు, 1884, లో ఎఫిషియన్ కళాశాల నుంచి విద్యను పూర్తి చేసినారు ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసించినారు అందువలన ఆయన ఆంగ్లంలో నిష్ట దవమే కాకుండా ప్రాచ్యాత రాజకీయాలను అవగాహన చేసుకున్నాడు ఆకలింపు చేసుకున్నాడు జనస్ట్ వార్డ్ మిల్ హాండ్స్ ఆఫ్ లాంటి తత్వవేత్తల భావజాలను అమాంతంగా అభిమానించేవాడు 18 వ వయసులో అతడు డిగ్రీ పూర్తి చేశాడు ఇతను సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని స్థాపించినారు మహమ్మద్ అలీ జిన్నా మహాత్మా గాంధీ గార్లకు రాజకీయ గురువు గోఖలే గారు గోఖలే రెండుసార్లు వివాహం చేసుకున్నారు 1880 ఆయన సావిత్రిబాయితో బాల్య వివాహం జరిగింది ఆమె కొంతకాలానికి అనారోగ్యంతో మరణించింది తర్వాత 1887లో రిషి భామను రెండో పెళ్లి చేసుకున్నారు ఆమె ఇద్దరి కుమార్తెలకు జన్మనిచ్చిన తరువాత 1899లో మరణించినారు తరువాత ఆయన మళ్లీ వివాహం చేసుకోలేదు ఆయన సంతానాన్ని బంధువులే పెంచి పెద్ద చేశారు నేడు ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీలాంటి మహానుభావులు మన భారతదేశంలో పుట్టినందుకు మేము చాలా గర్వంగా చాలా సంతోషంగా ఆస్వాదిస్తున్నాము నేటి యువత మీలాంటి వారిని ప్రతిరోజూ స్మరించుకుంటూ మీ అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా తెలుసా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి ఎక్కడ, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, కేఎంఆర్ కర్నాటి మనోహర్, దట్ ఇస్ కర్నాటి, దిస్ ఇస్ మనోహర్

## కంచికచర్ల పట్టణంలో స్థానిక కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం ఎదుట సహకార సంఘాల సిబ్బంది ధర్నా



**ఎన్టీఆర్ జిల్లా 24/7 గ్లోబల్ న్యూస్** నందిగామ ఇన్ చార్జ్ జీవో నెంబర్ 36 అమలు చేయాలని 2019 నుంచి 2024 వరకు పెండింగ్లో ఉన్న పిఆర్సీలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు2019 నుంచి సహకారం సంఘం లో చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు

## నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని కమిటీ సభ్యులు



**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి.** నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు బర్కుంట నరేందర్, ఉపాధ్యక్షులు సవీన్, సాయికృష్ణ,కోశాధికారి సంతోష్, లింగం సభ్యులు రానా, శివ, సుబ్బారెడ్డి, శ్రీను, విజయ్, సాయినాథ్, హరీష్,రాజు, నారాయణ, లక్ష్మణ్, నవీన్, భీమ్రాజ్ లు పాల్గొన్నారు....

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**గ్లోబ్ న్యూస్ :దుబ్బాక:ఫిబ్రవరి 19:** ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. గురువారం దుబ్బాక మండలం ఆరెపల్లె గ్రామానికి చెందిన చెట్టి నర్సింలు అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న చీకోడ్ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీకోడ్ గ్రామ ఉప సర్పంచ్ బొందనగారి మల్లేశం, ఆరేపల్లి గ్రామ ఉప సర్పంచ్ బైరగొని బాలగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెట్టి కృష్ణం రాజు, చెట్టి భూపతి, చెట్టి గంగాధర్, చెట్టి అనంతరాములు, చెట్టి నారాయణ బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. చీకోడ్ ఎంపీటీసీ పరిధిలోని పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు.

## మహిళ బిల్డింగ్ కు భూమి పూజ చేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజు



**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 19:** దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయపల్లి, గ్రామపంచాయతీ పరిధిలోని పరుశురాం నగర్ గ్రామంలో నూతనంగా మంజూరైన మహిళ బిల్డింగ్ కు గ్రామ సర్పంచ్ & దుబ్బాకసర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజ్ చేతుల మీదుగా భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం, మహిళల సాధికారత కోసం ఇలాంటి భవనాలు నిర్మించడం చాలా సంతోషకరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,జజ,జూ,ఝా అధ్యక్షురాలు, ఘాచీవీ, ఆశ వర్కర్స్,మహిళా సంఘం మహిళలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## .తంగడపల్లి మడికట్టు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా బైక్ ర్యాలీ



**చేవెళ్ల, ఫిబ్రవరి 19 ( గ్లోబ్ న్యూస్ ):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. తంగడపల్లి గ్రామం నుండి ప్రారంభమైనర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని బైక్ లపై శివాజీ మహారాజ్ చిత్రపటాలను, కాషాయ పతాకాలను పట్టుకుని నినాదాలు చేశారు. దేశభక్తి గీతాల మధ్య శివాజీ మహారాజ్ వీరత్వం, పరాక్రమం, ధర్మరక్షణ గురించి పాల్గొన్న నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు.ర్యాలీ అనంతరం సర్పంచ్ పామెన రాములు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళు లు ఘటించారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి మణికట్టు యువత ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

